క్లుప్తంగా

దాతల తోడ్పాటు అభినందనీయం



గుడివాడరూరల్: పశు పోషకుల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ అన్నారు. మండల పరిధిలోని లింగవరం గ్రామంలో గుడివాడ లయన్స్‌క్లబ్ ప్రగతి ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ గద్దే పుష్పరాణితో కలసి ఏఎంసీ చైర్‌పర్సన్ గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పశువులకు పశు వైద్యుడు డాక్టర్ వేణు వైద్య సేవలు నిర్వహించి అవసరమైన మందులను, మిక్చర్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), లయన్స్‌క్లబ్‌ప్రగతి ఉపాధ్యక్షుడు నల్లూరి శేషగిరిరావు, సెక్రటరీ అన్నే నవీన్, లయన్స్‌ప్రగతి జిల్లా నేతలు పాల్గొన్నారు.

నవరాత్రి మహోత్సవాలు జయప్రదం చేయండి



గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులను కోరారు. గురువారం ఆలయ ప్రాంగణంలో నవరాత్రి మహోత్సవాల బ్రోచర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ ఉదయం 6.45 గంటలకు వేద మంత్రోచ్చరణల మధ్య శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభిస్తామన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

20,557 ఎకరాల్లో పంట నమోదు

పామర్రు: మండలంలోని 17 సచివాలయాల పరిధిలో ఇప్పటి వరకు 20,557.84 ఎకరాలలో పంట నమోదు ప్రక్రియ పూర్తయ్యిందని పామర్రు మండల వ్యవసాయ అధికారి నాగరాణి అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఈకేవైసీ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ఈకేవైసీ చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలోని 6366 మంది రైతులు మాత్రమే ఈకేవైసీ పూర్తి చేశామన్నారు. ఇంకా 2,445 మంది రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకోవాల్సి అన్నారు. రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఈకేవైసీ కోసం సంప్రదించాలన్నారు. ఈకేవైసీ పూర్తికాకపోతే వ్యవసాయ శాఖ నుంచి పథకాలు ఏపీ వర్తించవన్నారు.

టిడ్కో ఇళ్ల తాళాలు అందజేత



గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన టిడ్కో ఇళ్ల తాళాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. స్థానిక కైకల సత్యనారాయణ కళామందిరంలో గురువారం స్థానిక 11వ వార్డుకు చెందిన 114 మంది లబ్ధిదారులకు ఈ తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని వసతులతో కూడిన గృహాలను అందజేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తాము రుణపడి ఉంటామని లబ్ధిదారులు అంటున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహరావు, వంగలపూడి కనకబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్ గఫార్, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సుబ్బారాయుడి హుండీ లెక్కింపు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం హుండీలను లెక్కించారు. స్వామివారికి రూ.12,42,745 నగదు, 7 గ్రాముల బంగారం, 700 గ్రాముల వెండి ఆదాయంగా సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, చైర్మన్ శొంఠి నాగరాజు తెలిపారు. 100 రోజులకు గానూ ఈ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గుడివాడ డివిజన్ ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.షణ్ముఖం ఆధ్వర్యాన శ్రీ దుర్గా శివసాయి సంఘం సేవా కమిటీ సభ్యులు, పలు ఆలయాల మేనేజర్లు హుండీల లెక్కింపులో పాల్గొన్నారు. పాలక మండలి సభ్యులు, వీఆర్వో రామసుబ్బయ్య, పోలీసులు పర్యవేక్షించారు.

మెరుగైన వైద్యంతో ప్రజారోగ్యం భద్రం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌ను వృద్ధురాలికి అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్



కొండంగి శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

తోట్లవల్లూరు: పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. తోట్లవల్లూరు జెడ్పీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి రోగులకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. నిపుణులైన వైద్యులను, సిబ్బందిని గ్రామాలకు పంపి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గతంలో ఏదైనా జబ్బు చేస్తే హాస్పిటల్ ఖర్చుల కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందుతోందని అనిల్‌కుమార్ వివరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో 803 మందికి ఆరోగ్య పరీక్షలు, 233 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి డి. విజయలక్ష్మి, సర్పంచ్ పెనుమత్స రాధిక, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం వైఎస్సార్ సీపీ ఘనతే

కోసూరు(మొవ్వ): పేద, బడుగు వర్గాలకు కార్పొరేట్ స్థాయి వైద్య, విద్య అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ పీహెచ్‌సీ పరిధిలోని మొవ్వ మండలం కోసూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పరిశీలించారు. అధికారుల ద్వారా ప్రజల ద్వారా శిబిరంలో అందుతున్న వైద్య సేవల వివరాలు తెలసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడారు. డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ ఏ సాయికిరణ్, డాక్టర్ సాయి ప్రమోద్, డాక్టర్ విజయశ్రీ 934 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీటీసీ భూలక్ష్మి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి. సుధాప్రవీణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

గుడివాడ రూరల్: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మట్టా నాగమణివిక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుంటాకోడూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ గద్దే పుష్పరాణి, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి 118 రకాల మందులను అందజేస్తున్నారన్నారు. మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో 240మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు అంగడాల శ్రీరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘ఆరోగ్య సురక్ష’ శిబిరాలు

గుడివాడ టౌన్(నందివాడ): మండలంలోని తమిరిశ గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషులు 390, మహిళలు 390, చిన్నారులు 87, మొత్తం 867 మందికి వైద్యసేవలందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి. భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి. శ్రీనివాసరావు, సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి, ఎంపీటీసీ పిల్లా మాణిక్యం, వైద్యులు డాక్టర్ ఎం జీవన్‌కుమార్, డాక్టర్ ఎం సంఘమిత్ర, డాక్టర్ శివనాగిరెడ్డి, డాక్టర్ పావనిశ్రీ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంజీవ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఆరోగ్యం

పామర్రు: ఇంటింటికీ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక విష్ణాలయం కల్యాణ మండపంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించి పరిపూర్ణ ఆరోగ్య వంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అనంతరం శిబిరంలో ఎంపీపీ ఆరోగ్య వైద్య పరీక్షలను చేయించుకున్నారు. రోగులకు ఆరోగ్య సురక్షవైద్య కిట్లను పంపిణీ చేశారు. చివరిగా స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కె. స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు ఏ రమాదేవి, గ్రామ సర్పంచ్ కె. కస్తూరి, ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్‌సభ్యులు ఎండీ హస్మతుల్లా, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ లక్ష్యం

కై కలూరు: ఆరోగ్యాంధ్రప్రదేశ్ స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు మండలం గోపవరం, కలిదిండి మండలం కొండంగి గ్రామ పాఠశాలల వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచులు ఉలిసి వసంత కుమారి, అల్లూరి మంగారావు, తిరుమలశెట్టి జ్యోతి, ఎంపీటీసీలు ఈదా కృష్ణకుమారి, ఉమ్మానేని లక్ష్మణరావు, వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, కనకదుర్గారాణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ పాల్గొన్నారు.



వృద్ధులకు జగనన్న ఆరోగ్యకిట్లు అందజేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీలు



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ అశోక్‌కుమార్

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలో పేదలకు ఉచిత వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని వైవాకలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, సర్పంచ్ నున్న పద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు బోయిన నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు పైడిపాటి వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యం

మండవల్లి: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెరికెగూడెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు. వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, పార్టీ మండలాధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, సర్పంచ్ పెరుమాళ్ల పద్మ, ఎంపీటీసీ పెరుమాళ్ల లక్ష్మీకాంతం, కొర్లపాడు సర్పంచ్ నాగేశ్వరరావు, తహసీల్దార్ కె.రాజ్‌కుమార్, ఎంపీడీఓ సీకే వెంకటరమణ పాల్గొన్నారు.

‘సురక్ష’ శిబిరాలకు విశేష స్పందన



గురజాడ వైద్య శిబిరంలో డీఎంహెచ్‌ఓ గీతాబాయి

పమిడిముక్కల: జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు విశేష స్పందన లభిస్తోందని డీఎంహెచ్‌ఓ గీతా బాయి అన్నారు. మండలంలోని గురజాడలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె గురువారం సందర్శించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వార్డులను పరిశీలించి, వైద్యులు మమత, బాలాజీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉయ్యూరు ఆర్డీఓ విజయ్‌కుమార్ శిబిరాన్ని సందర్శించి రోగుల వివరాలు తెలుసుకొన్నారు. వైద్య శిబిరాన్ని ఉపసర్పంచ్ షుకూర్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో 580 మంది రోగులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఎంపీడీఓ విఠల్‌పాల్, ఈవోఆర్డీ కొండేటి వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ బొల్లా వెంకటేశ్వరరావు, కార్యదర్శి రమణ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, ఎంపీటీసీ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు పామర్రులో ఎమ్మెల్యే పర్యటన

పామర్రు: గ్రామంలో సచివాలయం–4 వద్ద శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు జరగనున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ పాల్గొంటారని పామర్రు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. అలాగే సాయంత్రం మండల పరిధి కొండిపర్రులో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మండలంలోని పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

సమాజ సేవలో ముందుండాలి



పామర్రు: సమాజ సేవకు పాస్టర్లు పాటుపడాలని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక విజన్ లైఫ్ సెంటర్‌లో పాస్టర్ల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సాల్మన్ మాట్లాడుతూ పాస్టర్లు ప్రభువు సేవతో పాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రముఖ పాస్టర్ కలపాల ప్రభాకర్‌ను ఉత్తమ పాస్టర్‌గా ఎంపిక చేసి సన్మానించారు. ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో భవిష్యత్తు

గుడివాడ టౌన్: నైపుణ్యాలను మెరుగుపరుచుకున్న వారు మంచి భవిష్యత్ పొందుతారని కృష్ణాజిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న రెండు వారాల కంప్యూటర్ శిక్షణ నైపుణ్య శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా యువత నైపుణ్యాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ శిక్షణలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకున్న వారికి మెరుగైన ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ జి. వెంకటరత్నం, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు, డైరెక్టర్ కల్యాణ్ కుమార్, కార్యదర్శి వేములపల్లి కోదండరామయ్య పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్ పోటీలకు అసిస్సీ విద్యార్థులు



పామర్రు: రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు తమ హైస్కూల్ విద్యార్థులు అర్హత సాధించారని అసిస్సీ హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ పలసా సబాస్టియన్ తెలిపారు. స్థానిక అసిస్సీ హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు జి. ఆదర్శ, జి. మహిమ విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక అయ్యారని అన్నారు. విజేతలైన విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీలు జీ గ్లాడిసన్, శ్రీనివాసరావులను కరస్పాండెంట్ సిస్టర్ మెర్సీ జోసఫ్, ప్రిన్సిపాల్ అభినందించారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కైకలూరు: న్యాయవాదులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్న రూ.20 స్టాంపు నగదు చెల్లింపును తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యాన గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదులు మాట్లాడుతూ ఏపీ బార్ కౌన్సిల్ ఇటీవల అమలు చేసిన రూ.20 స్టాంపు చెల్లింపు సరైన నిర్ణయం కాదన్నారు. అడ్వకేట్ వెల్ఫేర్ వయస్సు పరిమితిని 50 సంవత్సరాల వరకు వర్తించే సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు నిరవధికంగా విధులను బహిష్కరిస్తున్నట్లు బార్ అధ్యక్షుడు సత్యనారాయణ ప్రకటించారు. కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎస్ రాజు, జనరల్ సెక్రటరీ బి.లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీ చావలి శంకర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



కొండిపర్రులో సంక్షేమపథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

కొండిపర్రు(పామర్రు): గతంలో ఓట్ల కోసం మాత్రమే ప్రజల ముందుకు వచ్చే ప్రజా ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమం తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధి కొండిపర్రు గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల యోగక్షేమాలను తెలుసుకున్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న పథకాల లబ్ధిని గురించి వారికి వివరించారు. నవరత్న సంక్షేమ పథకాల కరపత్రాన్ని వారికి అందజేశారు. అనంతరం వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగారు.

దశల వారిగా అభివృద్ధి పనులు..

ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో తమకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు స్వయంగా చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దశల వారీగా గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. పథకాలు అందని అర్హులెవరైనా ఉంటే వలంటీర్ల ద్వారా సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, తలారి మహేష్, పి. రత్నకుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు కూసం పెద వెంకటరెడ్డి, ఫణీంద్రరెడ్డి, కూసం మల్లేశ్వరరెడ్డి, పానే శివ మస్తాన్‌రావు, కుందేటి రాణి, కుంపటి భాస్కరరావు, పామర్తి వెంకటేష్, మున్నంగి శ్రీనివాసరెడ్డి, పుట్టి కిశోర్, తహసీల్దార్ భరత్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవం



కిశోర్‌ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

పామర్రు: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం 24న ప్రపంచ దృష్టి దినోత్సవం స్థానిక విష్ణాలయం కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే సూక్తిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. కళ్లు లేనిదే ప్రపంచం లేదని, కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. అనంతరం అంధత్వ సమస్యతో బాధ పడుతున్న చిన్నారులకు కళ్ల జోళ్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూపరాణి, సర్పంచ్ కె. కస్తూరి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ డి. బాల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కూచిపూడి రోటరీ ఆధ్వర్యంలో..

కోసూరు(మొవ్వ): ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మొవ్వ మండలం కోసూరులో అసిస్టెంట్ ఆప్తామాలజిస్ట్ డి. కోశోర్‌ని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఘనంగా సత్కరించారు. కూచిపూడి రోటరీ అధ్యక్షుడు కె. రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి. సుధాప్రవీణ్ పాల్గొన్నారు.

ఆర్టీఐని సక్రమంగా అమలు చేయాలి

మండవల్లి: సమాచార హక్కు చట్టాన్ని (ఆర్టీఐ) సక్రమంగా అమలు చేసి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండలాధ్యక్షుడు టి.అప్పారావు కోరారు. ఆర్టీఐ 18వ వార్షికోత్సవం సందర్భంగా మండవల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ సమావేశాలు

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీల సమావేశాలు గురువారం జరిగాయి. ఇటీవల జరిగిన ఎఫ్ఎ–2 పరీక్షలకు సంబంధించి విద్యార్థులు చూపిన ప్రగతిపై పేరెంట్స్ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనుగుణంగా పలు పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లులతో మాట్లాడారు.

దసరా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: స్థానిక శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయ దసరా ఉత్సవాల గోడ, కరపత్రికలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) గురువారం ఆవిష్కరించారు. ఉత్సవాలు ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు జరగనున్నాయి. ఆలయ ఈవో శేఖర్, చైర్మన్ గుర్రం రాంబాబు ఎమ్మెల్యే నివాసంలో సమావేశమై గోడ, కరపత్రికలను ఆవిష్కరించారు. రామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బూరుబోయిన మోహనరావు, మురళీకృష్ణ, ప్రసాద్, పాము, గోకర్ణ యాదవ్ పాల్గొన్నారు.

ఉత్సవాలు విజయవంతం చేయాలి

ముదినేపల్లి రూరల్: మండలంలోని గురజ శ్రీ గంగాపార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. ఉత్సవాలు ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్నాయి. ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ చైర్మన్ మీసాల రామకృష్ణ ఆధ్వర్యాన ఎంపీపీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మేడూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు వెనిగళ్ళ రాంబాబు, రాచూరి కుమార్, పగడాల నాగు, పేర్ని పృధ్వీ, తుమ్మల చంద్రశేఖర్, మణికంఠ, షేక్ గౌస్‌బేగ్, కట్టా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి శనివారం వాడపల్లికి బస్సు

గుడివాడ టౌన్: భక్తుల సౌకర్యార్థం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు ప్రతి శనివారం బస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ డి. రాజేష్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు ఈ బస్సు బయలుదేరుతుందని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7382903299 సంప్రదించవలసిందిగా కోరారు.

రాష్ట్రస్థాయి ఖో–ఖో పోటీలకు ఎస్‌పీఎస్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు రాణి

గుడివాడ టౌన్: రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల ఖో–ఖో పోటీలకు గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు టీఎంఆ రాణి తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి ఎన్టీఆర్ జిల్లా మైలవరం ఎస్ఎస్‌కే హైస్కూల్‌లో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్–18 బాలబాలికల ఖో–ఖో జట్టు ఎంపికలో తమ పాఠశాలకు చెందిన టి. తిమోతీ, ఎస్‌కే ఆసిఫ్, ఎం. దుర్గాప్రసాద్, డి. రాకేష్, ఎస్. మహేష్, డి. దిలీప్ ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగే 42వ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో–ఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను డీవైఈఓ ఐ. పద్మారాణి, ఖో–ఖో సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి మడకా ప్రసాదు, స్కూల్ కమిటీ చైర్మన్ గుడివాడ సుమిత్ర అభినందించారు.